




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 04 ఫిబ్రవరి 2023





## మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీకి కార్యకర్తలే బలం. వారే మా సంపద. రెండు విడతలుగా విజయవంతం అయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ మూడో విడతగా ఈ నెల 10వ తేదీన మొదలై 28వ తేదీ వరకు సాగుతుందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు విడతల్లోనూ పార్టీ క్రియాశీలక సభ్యులను చేర్చడం కోసం ఎంతో కష్టపడి పనిచేసిన సుమారు 6,400 మంది పార్టీ వాలంటీర్లకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. పార్టీ క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదు, ప్రమాద బీమా నమోదు నిమిత్తం నా వంతుగా రెండు విడతల్లోనూ రూ.2 కోట్లు విరాళం ఇచ్చిన విషయం తెలిసిందే. మూడో విడతలోనూ నా వంతుగా కార్యకర్తల బీమా కోసం ఈ నెల 10వ తేదీన నా వంతు విరాళం అందిస్తున్నాను. మూడో విడతలోనూ బలమైన స్ఫూర్తితో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమష్టిగా ముందుకు తీసుకువెళ్లి, విజయవంతం చేయాలని శ్రీ పవన్ కళ్యాణ్ కోరారు.

## ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యత పెరగాలి: బత్తుల

**కార్యకర్తలకు భద్రత నిచ్చే పార్టీ ఒక్క జనసేన మాత్రమే..**

**నియోజకవర్గంలో సహజ వనరుల దోపిడి పూర్తయిన వెంటనే ఈ వైసీపీ వారు ప్రజల ఆస్తుల మీద పడతారు..**


**జననీరాజనాలతో ముందుకు సాగిన మహాపాదయాత్ర 68వ రోజు..**



శతఘ్ని న్యూస్: రాజానగరం: జనం కోసం జనసేన.. మహాపాదయాత్ర 68వ రోజు కార్యక్రమం మండల కేంద్రమైన కోరుకొండ గ్రామంలో.. ఆలహార్ సింగర్ పేటలో జరిగింది.. కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి సింగర్ పేటలో విస్తృతంగా పర్యటిస్తూ.. ప్రతి ఒక్కరినీ జనసేన పార్టీకి ఓటు వేసి, పవన్ కళ్యాణ్ గారిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరుతూ, నేటి రాజకీయ వ్యవస్థలో సామాజిక స్పృహ, బాధ్యత కలిగిన పార్టీ జనసేన పార్టీ మాత్రమే ప్రజాపాలన తీసుకు రాగలదని.. కార్యకర్తలకు ఏ కష్టం రాకూడదని కార్యకర్తల భద్రత కోసం ఇన్సూరెన్స్ చేస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అని.. ఈ వైసీపీ అరాచక ప్రభుత్వం పొరబాటున మళ్లీ వస్తే ఇప్పటివరకు సహజ వనరుల దోపిడీ మాత్రమే జరుగుతుందని.. అవి దొరకనప్పుడు ప్రజల ఆస్తులు కూడా కబ్జాలు చేయడానికి వీళ్ళు ఏమాత్రం వెనకాడరని ప్రజలకు వివరిస్తూ___ జనసేన పార్టీ ఆశయాలు, విధివిధానాలను ముద్రించిన కరపత్రాలను పంచుతూ___ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించడం జరిగింది.. కార్యక్రమంలో మహిళలు, పెద్దలు విశేష ఆదరణతో ముందుకు సాగిన ఈ మహాపాదయాత్రలో జనసేన సీనియర్ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.









సలహాదారుల వ్యవస్థ రాజ్యాంగబద్ధతపై జగన్ సర్కార్‌కు హైకోర్టు మొట్టికాయలు!

## వైసీపీ ప్రభుత్వంలో దగాపడ్డ, మోసపోయిన ఎస్సీ,ఎస్టీ లకు అండగా జనసేన పోరాటం



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లాలో కొండేపి నియోజకవర్గంలో పొన్నలూరు మండలంలో అగ్రహారం సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద 4-02-2023 శనివారం రోజున ఉదయం 10 గంటలకు ఎస్సీ,ఎస్టీలకు చట్ట ప్రకారం రావలసిన నిధులు మరియు సంక్షేమ పథకాల కోసం జనసేన పార్టీ నుండి పోరాటం చేయడం జరుగుతుంది. అదేవిధంగా పొన్నలూరు మండలంలో జాతీయదళిత నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత మరియు ప్రజా సంఘాల నాయకులు హాజరవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పొన్నలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ పిలుపునిచ్చారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 04 ఫిబ్రవరి 2023





## క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి: వరికూటి నాగరాజు




శతఘ్ని న్యూస్: దర్శి: జనసేన పార్టీ అధినేత గౌరవనీయులు పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్న జనసేన పార్టీ 3వ విడత క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తారీకు నుండి 28వ తారీకు లోపు నిర్వహిస్తామని అధికారికంగా ప్రకటించిన సందర్భంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి మరియు దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు మాట్లాడుతూ.. దర్శి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క జనసైనికులు మరియు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు ఈ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకోవాలని తెలియజేశారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని సంచలన నిర్ణయాన్ని కేవలం 500 రూపాయల సభ్యత్వ నమోదుతో 5,00,000/- లక్షల ప్రమాద బీమా పథకాన్ని అందజేస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అంటూ, మనందరి కోసం వారి సొంత డబ్బును కూడా పార్టీ కోసం ఖర్చు పెడుతున్న పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంలో వాలంటీర్లుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఎక్కువ సభ్యత్వ కార్యక్రమాలు చేయాలని శుక్రవారం నాగరాజు వారి కార్యాలయంలో తెలియజేశారు.

## జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపు

శతఘ్ని న్యూస్: నెల్లూరు: ముస్లిం సోదరులకు పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానం.. జనసేన పార్టీలో ముస్లిం సోదరులకు ప్రత్యేక గుర్తింపు ఉంది, వారి అభిమానాన్ని పార్టీకి మద్దతు మార్చి గాజు గ్లాస్ కి ఓటు వేయిద్దాం.. అంటూ స్థానిక 48వ డివిజన్ కార్యకర్తలు షాజహాన్, ప్రతాప్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపు ఏడవ రోజులో భాగంగా వారి కుటుంబ సభ్యుల మద్దతు తీసుకొని స్థానిక ఇరుగు పొరుగు వారికి జనసేన డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగింది. పలువురు ముస్లిం కుటుంబాలు ఈసారి జనసేనకు మద్దతు ఇస్తామంటూ సంతోషంగా పలకరించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ.. ముస్లిం పేద కుటుంబాలకు ఇస్తున్న షాదీ తోఫా, పేద విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్ల జాప్యం చేసి వారిని లెక్క పెట్టడం లేదు ఈ వైసీపీ ప్రభుత్వం.. రాష్ట్ర అభివృద్ధి లేక వివిధ భాగాలకు చెందిన నిధులను మళ్లింపులో భాగంగానే ఇటువంటి అవస్థలకు గురికావాల్సి వస్తుంది. వైసీపీ నేతలు తమ సొంత నిధులను ఇస్తున్నట్లుగా ఓటు వేసి గెలిపించిన ప్రజలు నిలదీయాల్సిన పరిస్థితి వస్తుంది.. రాష్ట్ర అభివృద్ధి జరిగి అన్ని వర్గాల వారు సమాన ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే ఈసారి పవన్ కళ్యాణ్ గారికి అవకాశం ఇచ్చి జనసేనను గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్, ప్రశాంత్ గౌడ్, షాజహాన్, ప్రతాప్, కంతర్ణబాయ్, అమీన్, మౌనేష్, హేమచంద్ర, అలేఖ్ తదితరులు పాల్గొన్నారు.





## మన ఊరిలో జనవాణి 2వ రోజు





శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల: నెల్లిమర్ల నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి చేపట్టిన మన ఊరిలో జనవాణి కార్యక్రమం అశేష స్పందనతో కొనసాగుతోంది, మన ఊరిలో జానవాణీ 2వ రోజు కార్యక్రమాన్ని చౌడవాడ పంచాయతీలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ చౌడవాడ అభివృద్ధి పరంగా ఎన్నో ఏళ్ళు వెనకబాటు తనానికి గురి అయిందని, ప్రస్తుత పాలకుల పని తీరు చూస్తుంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందే దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదని పేర్కొన్నారు, కృష్ణాపురంకి చెందిన నేత, జనసేన మరియు పవన్ కళ్యాణ్ గారి సిద్దాంతాలకి ఆకర్షితులై మొన్నం రాజు వైసీపీలో ఇమడలేక జనసేన పార్టీలో లోకం మాధవి అధ్యక్షతన జనసేన తీర్థం పుచ్చుకున్నారు. చౌడవాడ లోని సమస్యల విన్న మాధవి ఎంతో మనోవేదన చెందారు, కళ్ళు గీత కార్మికులు నివసిస్తున్న రీజుపేటలో గత పదేళ్ళుగా రోడ్డు నిర్మాణం చేపట్టలేదు అంటే ఈ ప్రభుత్వాలకి ఈ ప్రాంతం పైన వున్న అశ్రద్ధ ఏంటో తెలుస్తుందని చురకలంలాటించారు, గర్భిణీ స్త్రీలు ఆ రోడ్డు మార్గంలో పయనిస్తుంటే నరకవేతన అనుభవిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు, కృష్ణాపురం జంక్షన్ నుండి చౌడవాడకి బస్సు సదుపాయం లేదని గ్రామంలో వున్న బాలికలు జంక్షన్ లో బస్సు దిగి రావాలి అని తమకి భద్రత కరువైందని బాలికలు పేర్కొన్నారు, జగనన్న కాలనీలకి సంబంధించి ఇళ్ల పట్టాలు కొండ ప్రాంతాలలో ఇవ్వడం జరిగిందని, అవి చదును చేయటానికి ఎంతో వ్యయంతో కూడిన పని అని పేర్కొన్నారు, జాగా వున్న వారికి ఇంకా బిల్లులు మంజూరు అవ్వలేదు అని గ్రామస్థులు తెలియజేసారు, చౌడవాడ పంచాయతికి చెందిన ఎంతో మంది యువత తమకి ఉద్యోగావకాశలు లేవు అని మొరపెట్టుకున్నారు, కుళాయి సమస్య ఉంది అని 15 రోజులకోసారి మాత్రమే నీరు వదుల్తున్నారు అని ట్యాంకులు ఎప్పుడు శుభ్రం చేయించలేదు అని వాటి వలన తమకి ఎన్నో సమస్యలు ఎదురుకుంటున్నాం అని గ్రామస్థులు వాపోయారు, రోలు చొప్పడి లో రోడ్డు నిర్మాణం జరగకపోతే జనసేన బాధ్యత తీస్కొని వేయిస్తాం అని చెప్పాక ప్రభుత్వం వారు స్పందించి రోడ్డు వేయించారని అది జనసేన విజయంగా బావిస్తున్నట్టు మాధవి తెలియజేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 04 ఫిబ్రవరి 2023





## సాటిలైట్ సిటీ గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులకు గృహ నిర్మాణం





శతఘ్ని న్యూస్: రాజమండ్రి: సాటిలైట్ సిటీ గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులకు తదేకం ఫౌండేషన్ మరియు జనసేన పార్టీ నాయకులు సహకారంతో స్థానిక జనసైనికులు గృహ నిర్మాణం చేశారు. ఆ గృహ నిర్మాణానికి శుక్రవారం జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ చేతుల మీదుగా గృహప్రవేశం చేయడం జరిగింది. అనంతరం జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ సమక్షంలో పెద్ద ఎత్తులో యువతీ యువకులు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ పేదవాడి కంట కన్నీరు తుడవడానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, రాష్ట్ర అభివృద్ధి పవన్ కళ్యాణ్ గారి ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి నగర అధ్యక్షులు వై శ్రీను, తూర్పుగోదావరి జిల్లా నాయకులు జామి సత్యనారాయణ, రాజమండ్రి నగర నాయకులు భాషా, రాజమండ్రి రూరల్ మండల అధ్యక్షులు చప్పా చిన్నారావు, మట్టపర్తి నాగరాజు, మండలం ప్రధాన కార్యదర్శి సిహెచ్ సునీల్, మండల కార్యదర్శి దీప్తి మహంతి సుబ్బారావు, సాటిలైట్ సిటీ గ్రామ అధ్యక్షులు గొడిసి పూడి నాగేంద్ర బాబు, ఉపాధ్యక్షులు పీతల సూరిబాబు, ఉపాధ్యక్షులు పోలూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి ఎలుగుబంటి దుర్గారావు, ప్రధాన కార్యదర్శి పాలవలస గోపి, ప్రధాన కార్యదర్శి అన్యం సుబ్రహ్మణ్యం, కార్యదర్శి కొల్లాటి సతీష్, కార్యదర్శి సేలం సురేష్, కార్యదర్శి కాజా శివరామకృష్ణ యూత్ ప్రెసిడెంట్ బోరా అప్పలనాయుడు, సేసెట్టి ప్రసాద్ బాబు, ప్రసాద్, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొనడం జరిగింది.

## గొర్లపాడు గ్రామంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం నియోజక వర్గం కవిటి మండలంలోని గొర్లపాడు గ్రామంలో ఆ గ్రామ జనసైనికుల సహకారంతో నిర్మించిన జెండా స్థూపంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన ఇంఛార్జి దాసరి రాజు, జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు తిప్పన దుర్యోధన రెడ్డి, బైపల్లి ఈశ్వర్ రావు, జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా ఆధ్వర్యంలో జనసేన జెండా ఎగురవేశారు. అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏదైతే ఈ నెల 10 వ తేదీ నుండి జరగబోయే కీయాశీలక సభ్యత్వం కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి రాజు, జాయింట్ సెక్రెటరీలు మాట్లాడుతూ ఈ క్రియాశీలక సభ్యత్వం విజయవంతం చేయాలని, ప్రతీ మండల స్థాయిలో గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ముందుకు తీసుకుని వెళ్తారని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచిలి జెడ్పీటీసీ అభ్యర్థి డొక్కరి ఈశ్వర్ రావు, శ్రీకాకుళం జిల్లా జనసేన ప్రోగ్రాం కమిటీ సభ్యులు క్రాంతి కుమార్, దివాకర్, నియోజక వర్గ ఐటీ కోఆర్డినేటర్ కాళ్ళ దాలయ్యా, మున్సిపాలిటీ 10 వ వార్డు ఇంఛార్జి రోకళ్ళ భాస్కర్, ఎంపీటీసీ అభ్యర్థులు తలగాన సుశీల, కుర్మారావు, కుసుంపురం సర్పంచ్ అభ్యర్థి అంగ సురేష్, దుంగు భాస్కర్, ప్రదీప్, శంకర్, వేణు, మన్మథ ,రాజశేఖర్, రామ్మూర్తి, డిల్లేష్, రామకృష్ణ, మిన్నారావు, హరి, ప్రదీప్, ప్రవీణ్, సురేష్, శ్యామ్, దుర్యోధన, మోహన్, గొర్లెపాడు జనసైనికులు తదతరులు పాల్గొన్నారు.



## జనసేన జనబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన తీగల చంద్రశేఖర్


శతఘ్ని న్యూస్: నెల్లూరు: సార్వత్రిక ఎన్నికల్లో మూడో ప్రత్యామ్నాయంగా జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్ ను సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని ఆ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి ఆదేశాలు మేరకు జనసేన జనబాట కార్యక్రమాన్ని విఘ్నేశ్వర, మహాలక్ష్మి, అభయఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేసి ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకపడ్డంతో పాటు వైసీపీ అరాచకాలను ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ విధానాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. జనబాట కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం జనసేన ఎన్నారై డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో సమ సమాజ స్థాపన, విలువలతో కూడిన రాజకీయ వ్యవస్థ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పడుతుందని సమాజ అభ్యున్నతి కొరకు ప్రతి ఒక్క జనసైనికుడు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రవర్ధన్, భాస్కర్, జమాల్ బాషా, నాగార్జున, ఇమ్రాన్, విజయ్, క్రాంతి, జనర్ధన్, మణి కార్తీక్, సాయి, శివ, తనూజ, శంకర్, మోహన్, మండల నాయకులు పాల్గొన్నారు.






శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV

శనివారం, 04 ఫిబ్రవరి 2023






## క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్స్ రివ్యూ మీటింగ్

శతఘ్ని న్యూస్: రాజానగరం: జనసేన పార్టీ ఆదేశాల మేరకు జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనలు మేరకు రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్స్ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈసారి కొన్ని క్రియాశీలక సంబంధిత యాప్ లో టెక్నికల్ గా కొన్ని చేంజెస్ జరిగాయి వాటిని వివరించిన ఐటి కో-ఆర్డినేటర్ రామకృష్ణ గత సంవత్సరంలో మన నియోజకవర్గం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు 5వేల పైగా అందరి సమిష్ఠ కృషితో చెయ్యటం జరిగింది. అలానే ఈ ఈ సంవత్సరం కూడా మరింత ఉత్సాహంతో జనసేన పార్టీ బలం పెరిగినందున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కన్నా మన రాజానగరం నియోజవర్గం మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటూ అధిష్టానం ఆదేశాల మేరకు లింక్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో రాజానగరం నియోజకవర్గం ఐటి కో-ఆర్డినేటర్ వెంటపాటి రామకృష్ణ, నియోజకవర్గం జనసేన పార్టీ వీర మహిళలు కందికట్ల అరుణ, కామిశెట్టి హిమశ్రీ, కోరుకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు మండపాక శ్రీను, రాజానగరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు బత్తిన వెంకన్న దొర, సీతానగరం మండల కారిచర్ల విజయ్ శంకర్, సీతానగరం మండలం కో-కన్వీనర్ కాత సత్యనారాయణ, రాజానగరం మండల ప్రధాన కార్యదర్శి కవల శ్రీరామ్, బాపిరాజు, అడబాల హరి, తెలగఒరెడ్డి దుర్గా ప్రసాద్, మెడిద వీరబాబు, కోరుకొండ మండలం గౌరవ అధ్యక్షులు చదువు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పోసిబాబు, కోలా జాన్ ప్రసాద్, సంయుక్త పెమ్మాడు సతీష్, సోడసాని శివాజీ, దేగల హరిచంద్ర ప్రసాద్, దేగల మహంకాళి రాజు, పెరుగు బాబి, తన్నీరు నాగేంద్ర, చల్లా ప్రసాద్, నరకుల దివాకర్, రామాశెట్టి రాజా, బోనగిరి జగదీశ్, అప్పలకొండ, చదువు ముక్తేశ్వరరావు, తన్నీరు తాతాజీ, మండపాక మురళి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: పితాని బాలకృష్ణ



శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం: ఫిబ్రవరి 10 నుండి 28 వరకు జనసేన పార్టీ చేపట్టబోయే మూడవ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు మరియు అభిమానులు అందరూ విజయవంతం చేయవలసిందిగా పితాని బాలకృష్ణ కోరారు. శుక్రవారం ఉదయం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకం గా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గతంలో జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యులు మరలా రెన్యువల్ చేయించుకోవాలని కొత్తగా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని అనుకునే వారికి ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. గతంలో ముమ్మిడివరం నియోజకవర్గంలో ప్రమాదంలో మరణించిన ఎంతోమంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు ప్రమాద భీమా అందించినట్లు ఆయన తెలియజేశారు. కేవలం 500 రూపాయలు రుసుముతో ప్రమాదంలో మరణిస్తే 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా మరియు ప్రమాదంలో గాయపడిన వారికి 50,000 రూపాయలు అందించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఆయన తెలిపారు. జనసేన కార్యకర్తలకుప్రమాదం జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండేందుకు పవన్ కళ్యాణ్ ఎంతో ఖర్చు పెట్టి ఇన్సూరెన్స్ కంపెనీకి భారీ మొత్తంలో డబ్బులు చెల్లిస్తున్నారని వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో క్రియాశీలక సభ్యత్వాలు చేయించిన వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు.

## షా బుఖారి బాబా ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న అక్కల రామ మోహన రావు

శతఘ్ని న్యూస్: మైలవరం: కొండపల్లి పట్టణ పరిధిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షా బుఖారి ఆస్థాన పీఠాధిపతి, షా బుఖారి బాబా నిత్యాన్నదాత అల్తాఫ్ బాబా సాదరంగా మేళతాళాలతో ఆహ్వానించి ఇస్లాం సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సత్కరించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మహోత్సవం అద్భుతంగా నిర్వహించారని, ఉరుసులో పాల్గొనడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేరుకు మల్లీ సురేష్, అడపా శివ, యరంశెట్టి సాంబ, రామాంజనేయులు, బస్టాండ్ రాధా, బాలు, తదితరులు పాల్గొన్నారు.





## జక్కా వాసుదేవరావుకు అండగానిలచిన డా. మూగి శ్రీనివాసరావు




శతఘ్ని న్యూస్: విశాఖపట్నం, దక్షిణ నియోజకవర్గం 36వ వార్డు జనసైనికులు జక్కా వాసుదేవరావు జనవరి 26న అనుకోని ప్రమాదానికి గురై, ప్రమాదంలో కుడిచేయ్యి విరిగిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు డా.మూగి శ్రీనివాసరావు వాసుదేవరావును హాస్పిటల్ లో జాయిన్ చేసి ప్రతిరోజు యోగక్షేమలు తెలుసుకొని, నేను ఉన్నాను అని భరోసా ఇస్తూ వారి కుటుంబసభ్యులకు, ధైర్యం ఇచ్చారు. అదేవిధంగా గురువారం వాసుదేవరావును డిశ్చార్జ్ చేసే సమయంలో హాస్పిటల్ కి వెళ్ళి దగ్గరవుండి ఇంటికి తీసుకోని వెళ్ళి 10,000/-రూపాయలు నగదు వారి కుటుంబసభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ నాపై చూపించిన మీ ప్రేమకి, నేను మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదు అంటూ.. నా తరుపున నా కుటుంబ సభ్యులు తరుపున మూగి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపి, మీలాంటి నాయకులు ఆపదలో ఉన్న జనసైనికులకు ఏ ఆపద వచ్చినా, నేను ఉన్నాను అని మీరు ముందుకొచ్చి నిలబడి ఆ జనసైనికులకు ధైర్యం ఇవ్వాలి కోరుకుంటున్నానని తెలియజేసారు.

## వారాహియాత్ర విజయవంతంకావాలి: కనక దుర్గ



శతఘ్ని న్యూస్: అమలాపురం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రవిజయవంతం కావాలని చిందాడ గరువు ఎమ్ పిటిసి మోటూరి కనకదుర్గ, మోటూరి వెంకటేశ్వరావు ఐ పోలవరం మండలం తిల్ల కుప్ప గ్రామంలో వీరన్న బాబు గద్దె వద్ద పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె గురువులు పళ్ళ దుర్గా భవాని, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, పలువురు వీర మహిళలు పోల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 04 ఫిబ్రవరి 2023






## కులాలను వేరు చేసి మాట్లాడే ప్రభుత్వం వైసీపీ మాత్రమే.. గంగులయ్య



శతఘ్ని న్యూస్: అల్లూరి జిల్లా, పాడేరు జనసేన కార్యాలయంలో జి.ముంచంగిపుట్టు, పంచాయితి కావురాయి, లింగపుట్టు గ్రామయువతతో గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన బోయా వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వంటి కుతంత్రాలు విరమించుకోవాలని, వైసీపీ ప్రజాప్రతినిధులు గిరిజనులకు ద్రోహం చేసే చర్యలను మానుకోవాలని, లేదంటే యావత్ గిరిజన జాతి దృష్టిలో జాతి ద్రోహులుగా మిగిలి పోతారని జనసేన పార్టీ హెచ్చరిస్తోంది. మీ తాత్కాలిక అవసరాలకోసం జాతి మనుగడ దెబ్బతీస్తోంది, వైసీపీ ప్రభుత్వం యొక్క గిరిజన వ్యతిరేక చర్యలను కండిస్తూ ఈ ఆలోచన విరమించాలని లేని పక్షమున వైసీపీ పార్టీ రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని తెలిపారు. అలాగే ఎస్టీ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అంశంపై అవగాహనలో భాగంగా ఈ సదస్సులో జనసైనికులనుద్దేశించి, రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజాపాలన జరగట్లేదు ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజరవాణా వ్యవస్థ, ప్రజారోగ్య వ్యవస్థ, విద్యాశాఖ హాస్టల్ వసతి నిర్వహణ వ్యవస్థ, ఉపాధి కల్పన వ్యవస్థ ఇలా అనేక రంగాల్లో మనం వెనక బాటుకు గురౌతున్నాం. కారణం ఏదైనా మన ప్రజాప్రతినిధుల వైఫల్యం బాగా కనపడుతుంది. ఇలా నిస్సిగ్గుగా ఇంకా అభివృద్ధికి నోచుకోకుండా ఇంకో 75 సంవత్సరాలు గడిపెద్దామా లేదంటే యువత, రైతు సాధికారత, మహిళ సాధికారతను బలంగా కోరుకునే వ్యక్తి పవన్ కళ్యాణ్ గారికి ఒక అవకాశం ఇచ్చేవిదంగా మారుమూల పల్లెల్లో సైతం జనసేనపార్టీని విస్తృతంగా బలోపేతం చేయాలని, జనసైనికులనుద్దేశించి తెలిపారు. ఈ సమావేశంలో పాడేరు మండలఅధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, సీదారి సన్నిబాబు, సాలేబు అశోక్ కొర్ర రాంబాబు, మాదేలి నాగేశ్వరరావు, వంతల ఈశ్వర్ నాయుడు, సోమరాజు జి.మాడుగుల నాయకులు మసాడి సింహాచలం, తల్లే త్రీమూర్తులు, టీవీ రమణ, చందు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కి సంఘీభావం తెలిపిన బైలుకించంగి గ్రామస్తులు


శతఘ్ని న్యూస్: అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం బైలుకించంగి గ్రామంలో జనసేన పార్టీ పాడేరు, అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా వంపూరు గంగులయ్య పిలుపు మేరకు చింతపల్లి మండల నాయకులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గ్రామస్తులనుద్దేశించి డా గంగులయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పరిపాలన మన పూర్వీకులు చూసారు. బ్రిటిష్ వారి కాలంలో ఇప్పుడు మనం చూస్తున్నాం పెద్ద తేడా ఏమీ లేదు మన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కనీసం 5% అయిన న్యాయం చేస్తే సంతోషించేవాళ్ళం కానీ జీవో నెం 3 కోల్పోయాం, 5వ షెడ్యూల్ ప్రాంతం అధికరణాలు, హక్కులు, చట్టాలు కోల్పోతున్నాం. గిరిజన ప్రతితినిధులుగా కనీసం తమవంతు వాదన అసెంబ్లీలో, పార్లమెంట్ లో వినిపించిన పాపాన పోలేదు అలాంటి ప్రజా ప్రతినిధులను ఎంచుకున్న గిరిజన ప్రజలు తమకు తెలియకుండానే తమజాతి ప్రయోజన అస్తిత్వం కబళించే ఒక మూర్ఖపు రాజకీయపార్టీకి అధికారం కట్టబెట్టారు కానీ ప్రస్తుతం యువత ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా యువత చేతుల్లో రాజ్యాధికారం అందించే ఆలోచన చేసిన జనసేనాని పవన్ కళ్యాణ్ పై వారి నాయకత్వం రాష్ట్ర యువత అశలు పెట్టుకుంది. ఇది మార్పుకి గొప్ప ముందడుగు అధికారానికి ముందు గంపెడు హామిలిచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల ఆలోచన ధోరణి మరల్చడానికి చెయ్యాల్సిన కుయుక్తులన్ని చేస్తుంది కాబట్టి ఈ సందర్భంగా నా గిరిజన జాతి ప్రజలందరికీ విన్నవిస్తున్నాం ఏ విలువలులేని రాజకీయశక్తిని మూర్ఖంగా నమ్ముతామో ఆ రాజకీయశక్తి గిరిజనుల పాలిట శత్రువయ్యింది ఇప్పటికైనా ప్రజలు మేలుకోవలని జనసేనాని ఒక అవకాశం ఇవ్వాలని నిజాయితీ తో ఓటు హక్కుని ప్రజాస్వామ్యయుతంగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామస్తులు డా వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో కండువాలు వేసుకుని జనసేన పార్టీ కి సంఘీభావం తెలిపారు రానున్న ఎన్నికల్లో మా శక్తి ఏమిటో పాలక ప్రభుత్వానికి చూపుతామని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటుచేసిన చింతపల్లి మండల నాయకులు రవి, బుజ్జిబాబు, శెట్టి స్వామి, కృష్ణమూర్తి, శ్రీను తదితర జనసైనికులని డా వంపురు గంగులయ్య అభినందిస్తూ పెద్దఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు.



## మల్లాడి సత్యలింగ నాయకర్ కు ఘన నివాళులు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కాకినాడ సిటీ ఇన్ ఛార్జ్ మరియు రాష్ట్ర పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్ ఆలోచనలతో శుక్రవారం ఉదయం 8.30 గంటలకు ఎం.ఎస్.ఎన్ చారిటీస్ లో స్వర్గీయ మల్లాడి సత్యలింగ నాయకర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21 డివిజన్ అధ్యక్షులు మండపాక దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మల్లాడి సత్యలింగ నాయకర్ మహాదాత మహా విద్యాదాత అని వారు చేసిన సేవలు మరువలేనివని ఆయన పేద విద్యార్థులు ఎవరూ చదువుకోకుండా ఉండకూడదని కొన్ని వేల ఎకరాలు దానం చేశారని ఆ ఎకరాలు ప్రభుత్వం పాలు కాకుండా ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఆ ట్రస్ట్ లోని పెద్ద విద్యార్థులు చదువుకోవాలని వాళ్ళు ఉన్నత చదువు చదివిస్తూ వాళ్లకు స్కాలర్షిప్ లిస్ట్ అందరి భవిష్యత్తు బాగుండాలని ఆయన ముందు జాగ్రత్తగా కొన్ని వేల ఎకరాలు దానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. 21 డివిజన్ కమిటీ సభ్యులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.



SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 04 ఫిబ్రవరి 2023




## జనం కోసం జనసేన 422వ రోజు






శతఘ్ని న్యూస్: జనం కోసం జనసేన 422వ రోజులో భాగంగా జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసుల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 900 గాజు గ్లాసులు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 54500 గాజు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. జనం కోసం జనసేన 423వ రోజు శనివారం సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జగ్గంపేట మండలం రామవరం(యానాదుల కాలనీ) గ్రామంలో కొనసాగించడం జరుగుతుంది. శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సోమవరం, జగ్గంపేట, కొత్తూరు, రాజపూడి, గోవిందపురం, గోనేడ, తామరాడ, కిర్లంపూడి, బూరుగుపూడి, మల్లేపల్లి, గండేపల్లి, కె గోపాలపురం గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుంది కావున అందుబాటులో ఉన్న జనసైనికులు అంతా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పాటంశెట్టి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అధ్యక్షులు మరిశే రామకృష్ణ, గండేపల్లి మండల అధ్యక్షులు గోన శివరామకృష్ణ, జగ్గంపేట మండల రైతు కమిటీ అధ్యక్షులు సింగం వాసు, జగ్గంపేట మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, జగ్గంపేట మండల బి.సి సెల్ అధ్యక్షులు రేచిపూడి వీరబాబు, జగ్గంపేట మండల టైలర్స్ సెల్ అధ్యక్షులు కిలాని శివాజీ, రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, జగ్గంపేట మండల ఉపాధ్యక్షులు తోలాటి ఆదినారాయణ, గండేపల్లి మండల ఉపాధ్యక్షులు సోడసాని కామరాజు, గండేపల్లి మండల ఉపాధ్యక్షులు యరమళ్ళ రాజు, జగ్గంపేట మండల ప్రధాన కార్యదర్శి గండికోట వీరపాండు, కిర్లంపూడి మండల కార్యదర్శి కుండ్లమహంతి స్వామి, కిర్లంపూడి మండల కార్యదర్శి ఎరుబండి పెద్దకాపు, ఇర్రిపాక గ్రామం నుండి చుక్కా బాబురావు, అరవాల నాని, కోటా జోగి నాయుడు, కూంద్రపు అశోక్, బూసాల అనిల్, బంక రాజు, కూనిశెట్టి దొరబాబు, మామిడాడ గ్రామ అధ్యక్షులు దెయ్యాల భద్ర, జె. కొత్తూరు నుండి పడాల దుర్గ, కాట్రావులపల్లి నుండి పసుపులేటి వెంకట సూర్యారావు, కృష్ణాపురం గ్రామం నుండి అమరపల్లి శ్రీనివాస్, సగరపేట నుండి నక్కా దుర్గారావు, ములికి శివరాం, గాది పెద్ద అప్పన్న, గాది నాగేంద్ర, గండికోట శ్రీను, గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లపుసెట్టి నాని, జానకి మంగరాజు, బూరుగుపూడి నుండి కోడి గంగాధర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ఇర్రిపాక గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన అరవాల నాని(అప్పారావు) కుటుంబ సభ్యులకు జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రా అభివృద్ధి – జనసేనతోనే సాధ్యం 26వ రోజు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, కుమ్మరి మిట్ట గ్రామంలో ఆంధ్రా అభివృద్ధి – జనసేన తోనే సాధ్యం 26వ రోజు కార్యక్రమాన్ని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి, ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు మండలంలోని కుమ్మరి మిట్ట గ్రామంలో జనసేన పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ కార్యక్రమంలో కొనసాగగా, గ్రామస్థులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా మా గ్రామ అభివృద్ధి నోచుకోవడం లేదు, మా గ్రామ పరిస్థితిని వివరిద్దమన్న వినే నాయకులే లేరు అని తెలిపారు. మనుబోలు గణపతి మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వస్తే యువతకి ఉపాధి అవకాశాలు, గ్రామ అభివృద్ధి జరుగుతుందని, నిత్యావసర ధరలు తగ్గుతాయని, రాబోవు సాధారణ ఎన్నికలలో జనసేన పార్టీ గుర్తు గాజుగ్లాసు కు ఓటు వేసి జనసేన పార్టీకి అధికారం ఇవ్వండి అంటూ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కత్తి భాను ప్రకాష్, తాండ్ర శ్రీను పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద భాదితులకు అండగా జనసేన



శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం, పూసపాటిరేగ మండలం, లంకలపల్లి పాలేం గ్రామ పంచాయతీలో గురువారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన ఇనపకుర్తి సత్యనారాయణ మరియు వెల్లూటి కనకరాజు కుటుంబాలను శుక్రవారం ఉదయం పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు అందించి, వారికి ప్రభుత్వం నుంచి వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ జనసైనికులు నరేష్, నరేంద్ర, యోగి, అనంత్ ఆధ్వర్యంలో మండల జనసేన కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జలపారి అప్పడుదొర, రాష్ట్ర మత్స్యకార విభాగ కార్యదర్శి కారి అప్పలరాజు, వీరమహిళ బాసి దుర్గ, సీనియర్ నేతలు బూర్లె విజయశంకర్, భలభద్రుని జానకీరామ్, కిలారి రామునాయుడు, మాదేటి ఈశ్వర్రావు, దుక్క అప్పలరాజు, పిన్నింటి అప్పలనాయుడు, బర్రి తాతారావు, సిద్ధు, బూర సతీష్, అల్లాడ రాము, జగదీష్, గుడివాడ జమరాజు, స్మార్ట్ రమేష్, లెంక సురేష్, పసుపులేటి మహేష్, సురేష్ పసుపులేటి, శ్రీను పసుపులేటి, చందు పసుపులేటి, భరత్, వెంకటేష్, జానకి, పవన్, సోని, బొట్ట హరీష్, బోట్ట నవీన్, బొట్ట సాయి, లంకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగాపురం గ్రామంలో జనసేన గ్రామ బాట

శతఘ్ని న్యూస్: పార్వతీపురం: జనసేన గ్రామ బాట ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పార్వతీపురం మండలంలో వున్న ప్రతి గ్రామంలో జనసేన నాయుకులు, జనసైనికులు, వీరమహిళలు పర్యటించి జనసేన పార్టి యొక్క సిద్దాంతాలు తెలియజేస్తూ పార్టీని గ్రామంలో బలోపేతం చేయడం మరియు ప్రజలు సమస్య తెలుసుకొని వాటికి సంభంధించిన అధికారులకు జనసేన పార్టి తరుపున తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం కోసం ఈ కార్యక్రమం రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 4వ రోజు పార్వతీపురం మండలం, గంగాపురం గ్రామంలో పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగురు మణి మరియు రూరల్ టీం అద్వర్యంలో జనసేన గ్రామబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## మరుగుదొడ్ల సమస్యని పరిష్కరించాలని జనసేన నాయకుల భిక్షాటన





శతఘ్ని న్యూస్: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్యని పరిష్కరించాలని శుక్రవారం కలెక్టరేట్ ముందు జనసేన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ మరియు జనసేన నాయకులు బిక్షాటన చేసారు. ఈ సమస్యపై సానుకూలంగా స్పందిచక పోగా, మేము ఇష్టం వచ్చినప్పుడే చేస్తాం అని జాయింట్ కలెక్టర్ మధుసూదన్ గౌరవ పదవిలో ఉండి బాధ్యతారహిత్యాంగా, నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో జనసేన నాయకులు కలెక్టరేట్ ముందే బైఠాయించి భిక్షాటన చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని అధికారులు తీరుకి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు అజయ్ క్రిష్ణ యాసంనేని, మెడబోయిన కార్తీక్, బండారు రామకృష్ణ, శ్రీకాంత్, సాయి గోపి, రమణ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




శనివారం, 04 ఫిబ్రవరి 2023

## మస్తాన్ రాయల్ ను సత్కరించిన డా. పసుపులేటి



శతఘ్ని న్యూస్: రాజంపేట: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గం, నందలూరు నుంచి కాలి నడకన తిరుమలకు వెళ్తున్న జనసైనికుడు మస్తాన్ రాయల్ ను తిరుపతి పీఏసీ ఆఫీసు నందు జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరి ప్రసాద్ శాలువాతో సత్కరించి ఈ పాదయాత్ర విజయవంతం కావాలని, ఆ దేవ దేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు.

## పవనన్న ప్రజా బాట కార్యక్రమం 58వ రోజు



శతఘ్ని న్యూస్: రాజంపేట: రాష్ట్ర ప్రజలకు సేవ చేయడానికి వస్తున్నాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని రాజంపేట జనసేన కార్యకర్త మల్లెం నరసింహులు పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టివెంకటరమణ ఆదేశాల మేరకు పవనన్న ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా 58వ రోజు శుక్రవారం రాజంపేట మండల పరిధి కారం పల్లె పంచాయతీలోని గుండాల పల్లె, పెద్ద కారంపల్లి, చిన్న కారంపల్లి, లింగరాజు పల్లె, మిట్టమీద పల్లె దొమ్మరోపల్లె గ్రామాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ, పవనన్న ప్రజాబాట కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జనసేన కార్యకర్త మల్లెం నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బడుగు బలహీన వర్గాల సమస్యలు తీరాలంటే జనసేన పార్టీ తోనే మార్పు సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు సేవ చేయడానికి వస్తున్నాడు మన పవన్ కళ్యాణ్ అని అన్నారు. ప్రజలందరూ, జనసేన పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు తాళ్లపాక శంకరయ్య, జనసేన వీర మహిళ జెడ్డా శిరీష తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపికి ఎందుకు అవకాశం ఇవ్వాలి?: ఎం హనుమాన్



శతఘ్ని న్యూస్: విజయవాడ: 2024లో వైఎస్ఆర్సిపికి ఎందుకు అవకాశం ఇవ్వాలని జనసేన రాష్ట్ర బీసీ నాయకులు మరియు న్యాయవాది ఎం హనుమాన్ ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపికి మళ్ళీ అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని ఇంకా దోచుకుంటారని, ప్రజల్ని ఇంకా ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తుందోనని ఎద్దేవా చేసారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపికి పలు ప్రశ్నలు సందించారు.. సిపిఎస్ రద్దు అని చెప్పి ఉద్యోగాలను మోసం చేసినందుకా..?, మీకు కమిషన్ ఇవ్వలేదని చెప్పి జాకీ అమరాజా కంపెనీలను పక్క రాష్ట్రానికి పంపించినందుకా..?, దేవాలయాల్లో దేవదయ శాఖ డబ్బులు దోచుకోవడానికి అవకాశం ఇవ్వాలా..?, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ జాబ్ నోటిఫికేషన్ అని చెప్పి యువతని మోసం చేసినందుకు అవకాశం ఇవ్వాలా?, లేకపోతే పోలవరం ఇంకొక ఐదు సంవత్సరాలు ముందుకు జరిపినందుకు అవకాశం ఇవ్వాలా?, మన దేశంలో ధనవంతులు జాబితాలో ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి గారిని ప్రపంచ ధనవంతుల జాబితాలో చేర్చడానికి అవకాశం ఇవ్వాలా ?, రిషికొండ లాగా ఇంకా అన్ని కొండల్ని భూమికి కబ్జా చేయడానికి అవకాశం ఇవ్వాలా?, రోడ్లు వెయ్యనందుకు అవకాశం ఇవ్వాలా ?, నిత్యావసరకులు ధరలు పెంచినందుకు అవకాశం ఇవ్వాలా ?, గంజాయి స్మగ్లింగ్ చేస్తూ యువతని గంజాయి మత్తులో ముంచినందుకు అవకాశం ఇవ్వాలా?, మద్యపానం నిషేధం అని చెప్పి సొంత బ్రాండ్లతో జగన్మోహన్ రెడ్డి ఖజానాని నింపినందుకు అవకాశం ఇవ్వాలా?, రౌడీయిజం చేసినందుకు అవకాశం ఇవ్వాలా, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 25 లక్షలు ఇల్లు ఇస్తానని చెప్పి 3.5 అయినా కనీసం 10% కూడా పేదలకు ఇల్లు కేటాయించినందుకు అవకాశం ఇవ్వాలా ??, యువతని నమ్మించి మోసం చేసి ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి మద్యం దుకాణంలో చాపల దుకాణంలో చేసే ఉద్యోగాలు ఇచ్చినందుకు మీకు అవకాశం ఇవ్వాలా? అంటూ.. 2024లో మీకు అవకాశం ఇస్తే ఇంకా ఎంత దోచుకుంటారని జనసేన తరపున ఎం హనుమాన్ ప్రభుత్వాన్ని నిలదీసారు.

## కీముడు పల్లి గ్రామంలో పర్యటించిన జాగరపు పవన్ కుమార్



శతఘ్ని న్యూస్: అల్లూరిజిల్లా ఆరకు నియోజకవర్గం పెదబయలు మండల అధ్యక్షులు జాగరపు పవన్ కుమార్ కీముడు పల్లి గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలో పలు సమస్యలు వాటి వివరాలు గ్రామస్తులను కలిసి తెలుసుకున్నారు. ప్రధానంగా త్రాగునీటి సమస్య అధికంగా ఉందని అలాగే సీసీరోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, పంట కాలువలు వంటి సమస్యలున్నాయని తెలిపారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులకు తెలియజేసి గ్రామస్థాయిలో సమస్యలపై పరిష్కరించేలా పోరాటం చెయ్యడానికి జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని పవన్ కుమార్ జాగరపు గ్రామస్తులకు తెలిపారు. ఈ పర్యటనలో మండల అధ్యక్షులు పవన్ కుమార్ జాగరపు జనసైనికులు విష్ణుమూర్తి, రాంబాబు, రమేష్, కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వర్షిత ఏజెన్సీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం: ఎర్రవంతెన దిగువన శ్రీ వర్షిత ఏజెన్సీ నూతన వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. మర్యాదపూర్వక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు, నాయకులు సత్తి శ్రీనివాస్, బండారు కిరణ్ పాల్గొన్నారు.

## దివ్యాంగుడైన నాగరాజుకు అండగా నిలబడదాం.. డాక్టర్. యుగంధర్

శతఘ్ని న్యూస్: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, వెదురుకుప్పం మండలం, మొండి వెంగనపల్లి పంచాయితీ, నెమలిగుంట గ్రామ నివాసి దివ్యాంగుడైన నాగరాజు కుటుంబానికి ఇళ్ల నిర్మాణం చేయుటకు శుక్రవారం మెజర్మెంట్ ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమానికి ప్రధాన దాతలు గుణశేఖర్ కు జనసేన పార్టీ, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు, ఈ సందర్భంగా డా. యుగంధర్ పొన్న మాట్లాడుతూ దాతలారా ముందుకు రండి, దివ్యాంగుడైన నాగరాజుకు అండగా నిలబడదాం, చక్కటి ఇంటి నిర్మాణం చేసి గృహప్రవేశం చేద్దాం, రండి చేయూతనివ్వండి, దాతలు దైవ స్వరూపులు దివ్యాంగులకు అండగా నిలబడండని యుగంధర్ పొన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు సతీష్, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, అజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జనసైనికులు పాల్గొన్నారు.






# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 04 ఫిబ్రవరి 2023






పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

# నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం



ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ
బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe Paytm Google Pay UPI


7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD
JANASENA ASTHRA
Google Play App Store

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 04 ఫిబ్రవరి 2023

